కర్నూలు | నంద్యాల
వార్త
24 జూన్, 2023 శనివారం పేజీలు 4

కేంద్ర ప్రభుత్వ పథకాలను
సక్రమంగా అమలు చేయాలి

దిశ సమావేశంలో కర్నూలు ఎంపి డాక్టర్.సంజీవ్ కుమార్

కర్నూలు, జూన్, 23, ప్రభాతవార్త : కేంద్ర ప్రబుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీన(దిశా) చైర్మన్, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణకమిటీ (దిశా) సమావేశాన్ని దిశానకమిటీ చైర్మన్ పార్లమెంట్ సబ్యులు డా.సంజీవ్ కుమార్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఎమ్మెల్సీ డా.మధుసూదన్, పాణ్యం శాసన సబ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కోడుమూరు శాసన సబ్యులు డా.జె.సుధాకర్, దిశా కమిటీ సబ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీన(దిశ) చైర్మన్ కర్నూలు పార్లమెంట్ సబ్యులు డా.సంజీవ్నకుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కేంద్ర ప్రబుత్వం అమలు చేస్తున్న 44 రకాల అభివృద్ధి పథకాల అమలుపై సమీక్షించుకుని, వాటి పురోగతి గురించి తెలుసుకోవడానికే జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ(దిశా) యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. 2016 సంవత్సరం నుండి ఇది దిశా గా పిలవబడుతోందని, అంతకుముందు ఇది విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ గా ఉండేదని తెలిపారు. దిశా కమిటీ సమావేశాలు త్రైమాసిక ప్రాతిపదికన ఎంపీ అధ్యక్షతన జరుగుతాయని అన్నారు. కేంద్ర ప్రబుత్వ పథకాల అమలులో ఏవైనా లోపాలున్నా, నిధుల దుర్వినియోగం అయినా తెలియజేయాలని సబ్యులకు సూచించారు. కర్నూలు జిల్లాలో చెక్ డ్యాంలు ఎన్ని ఉన్నాయి, వాటిలో ఎన్ని మరమ్మతులు చేయాలి, ఎంత బడ్జెట్ కావాలి అన్న వివరాలను ఇవ్వాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రబుత్వం దృష్టికి తీసుకోని వెళ్లి పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు.

2లో

బిజేపి అధికారంలోకి వస్తే రాయలసీమ
ప్రాజెక్టులు పూర్తి చేస్తాం..
- రెండు పార్టీలను నమ్మవద్దు..కేంద్ర ఐటి శాఖ మంత్రి దేవుసిన్హా చౌహాన్

ఎమ్మిగనూరు , జూన్ 23 ప్రభాతవార్త: దేశంలో 9ఏళ్ల బిజే పి పాలనలో ఎంత ప్రశాంతంగా ఉందని, కానీ కొన్ని చోట్ల కుటుంబ పార్టీల వల్ల రాష్ట్రాలు అభివృద్ధి చెందలేక పోతుందని వాటికి స్వస్తీ పలికి బిజేపికి ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రంలోని రాయలసీమ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని కేంద్ర ఐటి శాఖ మంత్రి దేవుసిన్హా చౌహాన్ తెలిపారు. శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని తేరుబజారు నందు మహజన్ సంపర్క్ అభియాన్ భహిరంగ సభను ఎమ్మిగ నూరు ఆసెంబ్లీ కన్వీనర్ కెఆర్.మురహరి రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర ఐటి శాఖ మంత్రి దేవుసిన్హా చౌహాన్,జాతీయ కార్యదర్శి సునీల్ దేవ్‌దర్ లు పాల్గొన్నారు. బహిరంగ సభను ఉద్దేశించి కెఆర్.మురహరి రెడ్డి మాట్లాడుతూ కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలను రాష్ట్రంలో జగనన్న పథకాల కింద పేర్లు మార్చుకొని ప్రకటనలు చేయడం తప్ప అభివృద్ధిలో మాత్రం శూన్యం అన్నారు.

2లో

‘ కాడెద్దులు కరువాయో .. సేనుబీడాయో ..’

- యాంత్రీకరణ పైనే అన్నదాత మొగ్గు
- జీవ జాతికి గడ్డురోజులు - పచ్చిగడ్డి కరువే ..
- పశు పోషణకు ప్రభుత్వ ప్రోత్సాహం

అవసరమంటున్న నిపుణులు

కొలిమిగుండ్ల, జూన్ 23, ప్రభాతవార్త : అన్నదాత పెద్ద కొడుకుగా భావించే బసవన్న ప్రస్థుతం అన్నదాతకు దూరమయ్యే పరిస్తితితులు నెలకొన్నాయి. అధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్ది సమస్యలు మరింత పెరుగుతూనే వున్నాయి. ఒకప్పుడు పాడి సంపదపై అధారపడిన కుటుంబాలన్నీ–పశుపోషణ భారం కావడంతో క్రమంగా వదులుకుంటూ వచ్చారు. ఉన్న పశువులను పశుగ్రాసం కొరత కారణంగా కబేళాలకు సాగనంపారు. వంద ఎకరాల భూస్వామి నుండి ఒక్క ఎకరం సన్నకారు రైతు వరకు అంతా యంత్రాలపైనే అధారపడ్డారు. దీంతో పల్లెటూళ్లలో సైతం ఏఇంట తొంగిచూసినా పశువులతో కళకళలాడే గాడి కానీ, ఇంటిముందు కాడెడ్లు గానీ కానరాని దుస్థితి. కాలంమారింది. అవులు, గేదెలు మాయమయ్యాయి. ఎద్దులు భారంగా కదిలిపోయాయి. గతంలో ఇంటికి కాడెడ్లు వుండేవి. ఇపుడు ఊరికంతా ఒకటి రెండు కాండ్లకు మించి కానరాని పరిస్థితి. పల్లెల్లో పశువులు లేకపోవడంతో ఎద్దుల ధరలు సైతం అమాంతం పెరిగిపోయాయి. ఒకప్పుడు కాడెడ్ల ధర రూ.20వేలు అంటెనే అమ్మో అనేవారు. ఇప్పుడు కాడెడ్ల ధర రూ.80వేల పైమాటే. దీంతో రైతులంతా యంత్రాలకు అలవాటుపడ్డారు. దుక్కి దున్నడం మొదలుకొని పంట నూర్పిడి వరకు వివిధ రకాల యంత్రాలదే కీలక పాత్రగామారింది. ఎద్దులపై మక్కువ సేద్యంపై అసక్తి గలవారే ప్రస్థుతం కష్టమైనా, నష్టమైనా బసవన్నలను పోషించడానికి సాహసిస్తున్నారు. మరికొంత మంది రైతులు ప్రస్తుత వర్షాభావ, ధరలపెరుగుదల నేపథ్యంలో వ్యవసాయమే దండగ అంటూ వాపోతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాక అప్పుల్లో కూరుక పోతున్నామని పెర్కొంటున్నారు. ఒకప్పుడు ఏరువాక వచ్చిందంటే పొలంనిండా ఎద్దులే. ఒక్కో రైతు నాలుగైదు కాండ్లు ఎద్దులతో విత్తనాల సాగు చేస్తుంటే పుడమితల్లి పులకించిపోయేది. ప్రస్తుతం అవైభవం కనుమరుగైంది. ఏపొలంలో చూసినా ట్రాక్టరు సేద్యమే కనిపిస్తోంది. మరోవైపు ఎద్దులు లేని సేద్యం ఎటువంటి ఉపయోగం లేదని రైతన్నలు వాపోతున్నారు. ఎద్దులతో సేద్యం చేస్తే మడక లోతుగా వెళ్లి లోపల వున్న తుంగగడ్డలు బయటపడతాయని తద్వారా మళ్లీ మొలక వచ్చే అవకాశం వుండదని పెర్కొంటున్నారు. పశువులు తక్కువ కావడంతో పొలాలకు రసాయనిక ఎరువుల వాడకమే తప్పని పరిస్థితి నెలకొంది. పలితంగా కలుపు భారంతో పాటు తెగుళ్లు అధికమై సాగు భారంగా మారింది.

2లో

రైతుల సంక్షేమమే
ప్రభుత్వ ధ్యేయం..!
- మంత్రి గుమ్మనూరు జయరాం

హాలహర్వి,జూన్ 23,ప్రభాతవార్త : రైతుల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నా రు. శుక్రవారం మండల కేంద్రమైన హాలహర్విలో పిఎం కిసాన్ యోజన పథకం కింద మంజూరైన వ్యవసాయ పరికరాలను రైతులకు పంపిణీ చేయడానికి మంత్రి జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్,రైతు భరోసా, పంటల భీమా తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అంతేకాకుండ రైతులకు పంటసాగులో సలహాలు,సూచనలు అందించేందుకు ప్రతి సచివాలయం పరిధిలో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎరువులు,పురుగుల మందులు,విత్తనాలు,వైఎస్సార్ యంత్ర పథకం ద్వారా రైతులకు 50శాతం సబ్సిడీతో ట్రాక్టర్లు,స్ప్రే పంపులు అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్దిని చూసి ఓర్వలేక టిడిపి నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మంత్రి జయరాం విమర్శించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లకే 90శాతం హామీలను అమలు చేశారన్నారు. టిడిపి నేత చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు వర్షాలు లేక రాష్ట్రం కరువు, కాటకాలతో ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్ప టి నుంచి రాష్ట్రం ప్రశాంతంగా ఉందని తెలిపారు. అనంతరం పిఎం కిసాన్ యోజన పథకం కింద మంజూరైన ఆయిల్ మోటర్లు,స్ప్రే పంపులు దాదాపు 500ల మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసు లు,ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ నారాయణ,ఎంపిపి నెట్టికం టమ్మ,జడ్‌పిటిసి సభ్యుడు లింగప్ప,చింతకుంట సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు,వైసిపి మండల కన్వీనర్ భీమప్పచౌదరి,బాపురం సర్పం చ్ నాగేంద్ర,మాజీ ఎంపిపి బసప్ప,ఏపిడి సలీంభాషా, ఎంపిడిఓ ఆం టోని,తహశీల్దార్ మల్లికార్జున స్వామి,వైసిపి నాయకులు వెంక టేష్,బాపురం చెన్నప్ప,దిబ్బలింగ,రాజశేఖర్,మోక మల్లి తదితరులున్నారు.

పోలీస్ సిబ్బంది సక్షేమానికి ప్రాధాన్యత - జిల్లా ఎస్పీ

నంద్యాల క్రైం, జూన్ 23, ప్రభాతవార్త: పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యతతో పాటు సమస్యలు పరిష్కారానికి ప్రతే్యక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రమైన పోలీస్ కార్యాలయంలో శుక్రవారం పోలీసులకు గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఆయనతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకటరాముడు, డిపిఓ సూపరింటెండెంట్ ఖాదర్‌వలి ఉన్నారు. ఈసందర ్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రీవేన్స్‌డేలో సిబ ్బందికి నిర్భయంగా సమస్యలపై చెప్పుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మిచువల్ ట్రాన్స్‌ఫర్లు, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్టు బదిలీలు ఎస్పీకి స్వయాన విన్నవించుకున్నారు. సమస ్యలు విన్న ఆయన తగిన పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌బి సిఐ దస్తగిరి బాబు, ఎస్పీ సిసి నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలు నేరుగా లబ్దిదారుల ఖాతాలోకే : కాటసాని

నొస్సం(కోవెలకుంట్ల),జూన్ 23,ప్రభాతవార్త: మా వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు మేలు చేర్చుడానికి 32 సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారుని ఖాతాలోకే వెల్లు తున్నాయని యంయల్ఎ కాటసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారము ని యోజక వర్గంలోని నొస్సం గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడిడ్డఓ కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వహించారు. ఈసందర్భముగా మల్కిరెడ్డి నేతృత్వంలో కాటసానికి ఘన సా ్వగతము పలికారు. అనంతరము అయన ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకము అయ్యారు. మీకు జగనన్న అందించిన సంక్షే పలాలు అన్ని అందాయా అందిన వాటితో మీరు సంతృప్తిగా ఉన్నారా అంటు అందరిని పలుకరిస్తు గడపడ గడపకు కలియ తిరిగారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ గడప గడపకు కార్యక్రము ఎక్కడి వెల్లిన ప్రజలు బ్రహ్మరథము పట్టుతున్నారని చెప్పారు.గనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టిలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పలాలు అందిస్తున్నదని చెప్పారు. ఇంకా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారిక జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పథకాలు అందించడము జరుగుతుందని చెప్పారు. నాత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన ముఖ్యమంత్రివైయస్ జగన్‌ను మనందరము మళ్లి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు.కాబట్టి వచ్చే ఎన్నికల్లో అందరు వైసిపి ప్రభుత్వానికి మద్దత్తు పలుకాలని కొరారు ఈకార్యక్రమయంలో కెడిసిసి సొసైటి చైర్మన్ గుండ సూర్యప్రకాశ్‌రెడ్డి మాజీ మర్కెట్ యాడు చైర్మన్ నాగరాజ్జనరెడ్డి మండల ఉపాద్యక్షులు చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో హత్య....
- నలుగురిని అరెస్ట్ చేసిన త్రీటౌనన్‌పోలీసులు
- ఒక ఆటో సీజ్
- వివరాలు వెల్లడించిన డీయస్పీ శివనారాయణస్వామి

ఆదోనిటౌన్, జూన్23, ప్రభాతవార్త ; మద్యం మత్తులో మాటామాటా పెరిగి పట్టణంలోని మండిగిరి కాలనీకి చెందిన హరిజన శంకర్‌ను ఈనెల 19వ తేదీన హత్య చేసిన నలుగురిని నాలుగు రోజుల్లోనే త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేసి కేసును చేధించారు. శుక్రవారం స్థానిక ఆస్పరి బైపాస్‌వద్ద సమాచారం మేరకు త్రీటౌన్ సీఐ నరసింహరాజు, ఎస్ఐలు చిన్న పీరయ్య, జైశంకర్, సిబ్బందితో ఆ నలుగురిని అరెస్టు చేశారు. ఈ మేరకు స్థానిక త్రీటౌన్ ఎలీఈస్‌స్టేషన్‌లో నలుగురు ముద్దాయిలను సీజ్ చేసిన ఆటో, హత్యకు వినియోగించిన కర్రను మీడియాకు చూపుతూ డీయస్పీ శివనారాయణస్వామి వివరాలు వెల్లడించారు.

బాబాగార్డెన్ వద్ద చోరీ

ఆదోని టౌన్, జూన్23, ప్రభాతవార్త ; పట్టణంలోని బాబాగార్డెన్ సమీపంలో ఉన్న ఇంటి యజమాని అరుణ్‌కుమార్ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత 20 రోజులక్రితం పనినిమిత్తం బెంగళూరుకు వెళ్లామని, శుక్రవారం ఉదయం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగలగొట్టారన్నారు. బీరువాలోని రెండు వెండి గ్లాసులు, రెండు గ్రాముల బంగారు ఉంగరం, ఒక జత కాళ్ల పట్టీలు, దేవుడు హుండీని దొంగలించారని తెలిపారు. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

ఈనెల 28న అమ్మఒడి
నిధులకు బటన్‌నొక్కుడు
- ఈనెల 26,27 తేదిల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలి

నంద్యాల విద్య, జూన్ 23, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 28వ తేదిన బడిఈడు గల పిల్లలు, పాఠశాలల్లో చదివే విద్యార్థులకు జగనన్న అమ్మఒడి కార్యక్రమం ద్వారా వారి తల్లుల ఖాతాలకు రూ.13 వేలు జమచేయనున్నట్లు అందుకు రా ష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఈనెల 26,27 తేదిల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతే్యక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని స్కూల్ ఎడు ్యకేషన్ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ ఆర్‌సినం.ఈఎస్‌సి02-30/45-2023-ఎ అండ్ 1 మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. అమ్మఒడి కార్యక్రమానికి నిధుల మంజూరులో విద్యార్థుల తల్లిదండ్రులకు విషయాలను తెలియపరచాలన్నారు. టాయిలెట్ మెయింటెన్స్‌కు పాఠశాల ఖర్చులకు రూ.2 వేలు పట్టుకొని మిగిలిన 13 వేలు తల్లుల ఖాతాలో జమచేయనున్నట్లు తెలిపారు. ఈప్రత్యేక సమావేశంలో మనబడి నాడు నేడు కార్యక్రమం వివరాలు, విద్యార్థులకు తాగునీటి వసతి, టాయిలెట్‌ల సౌకర్యం, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్‌చాక్‌బోర్డ్స్, కిచెన్ షెడ్స్, కాంపౌండ్‌వాల్, అదనపు తరగతి గదుల కోసం రాష్ట్రంలోని 15,715 పాఠశాలలకు రూ.3669 కోట్లు ఖర్చుచేశామని, రెండవ ఫేస్ కింద 22,344 పాఠశాలలకు రూ.8 వేల కోట్లు ఖర్చుచేశామని ఈవిషయాలు తల్లిదండ్రులకు వివరించాలని డిఇఓలకు, డిప్యూటి డిఇఓలకు, ఎంఇఓలకు హెచ్‌ఎంలకు అదేశాలు జారీచేశారు. నూతన విద్యావిధానం ద్వారా 3 నుంచి 10 తరగతుల వరకు అమలుచేస్తున్నందున ఇంగ్లీషు మీడియంలో జరిగే బోధన వివరాలను వివరించాలన్నారు. ప్రతి మండలానికి బాలికల కోసం ఒక జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్రంలో 292 ఉన్నత పాఠశాలలను బాలికల కోసం ఇంటర్ తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.352 కెజిబివి పాఠశాలల్లో 14 కళాశాలలు కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలుగా మార్పుచేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలలో ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉంచుతున్నామన్నారు. హెచ్‌ఎంలు, ఎంఇఓలు, డిప్యూటి డిఇఓ, డిఇఓ, ఎపిసి, ఆర్జేడిలు ఏవరు విధులు వారు స క్రమంగా నిర్వహించి విద్యాభివృద్ధికి కృషిచేయాలన్నారు.

రైతు(లకు) భరోసా (ఇవ్వని)కేంద్రాలు..!
- ఆర్‌బికెలో అన్ని దొరుకుతాయి అన్న మాట మాటలకే పరిమితమా..?
- నకిలీ విత్తనాలతో మోసపోతున్న రైతన్నలు - జేబులు నింపుకుంటున్న విత్తనాల వ్యాపారులు - మిర్చి విత్తనాల ధర ఘాటు

ఆదోని రూరల్,జూన్ 23,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అందించాలనే ఉద్దేశ్యంతో గ్రామస్థాయిలో రైతులకు సేవలందించేందుకు సచివాలయం ఆర్‌బికె కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సచివాలయం ద్వారా ప్రజలకు సేవలు రైతుభరోసా కేంద్రం ద్వారా రైతులకు విత్తనాలు,క్రిమిసంహారక మందులు తదితర రైతులకు ఉపయోగపడే విధంగా సేవలు అందించేందుకు రైతు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను గ్రామస్థాయిలో ఏర్పాటు చేసింది. రైతులకు ఈ ఆర్‌బికె ద్వారా ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలను అందచేస్తుంది. అయితే ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాలలో అన్ని విత్తనాలను రైతులకు అందిస్తున్నామని చెబుతున్నా తీరా రైతు పరచంద్రులు మాత్రం వేరు శనగ విత్తనాలు తప్ప వేరే విత్తనాలు దొరకడం లేదని రైతన్నలు వాపోతున్నారు. వ్యవసాయాధికారులు ప్రతి సమావేశంలోను రైతులు ఆర్బికె అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెబుతున్నారు. అయితే ప్రజలు ఆర్‌బికెకి వెళితే అక్కడ మాత్రం విత్తనాలు దొరకడం లేదని రైతులు వెనుతిరగాల్సిన దుస్థితి ఏర్పడింది. **ఆర్‌బికెలో రైతులకు అందని పత్తి విత్తనాలు :–** ముఖ్యంగా రైతన్నలు మార్కెట్‌లో అధిక ధరలు ఏ పంటలు పలుకుతాయో ఆ పంటలను సాగు చేసేందుకు రైతులు ఎక్కువ మక్కువ చూపుతారు. అయితే గత రెండేళ్లుగా పత్తి ధర అధికంగా ఉండడంతో రైతన్నలు పత్తి పంటను సాగు చేసేందుకు మక్కువ చూపుతున్నారు. గత ఏడాది కూడా ఆదోని నియోజకవర్గంలో అధిక స్థాయిలో పత్తి పంట సాగు చేశారు. ఇలా గమనిస్తూ పోతే రైతన్నలను వ్యా పారస్తులు అడుగుడుగునా మోసం చేస్తున్నారు. అదే పత్తి విత్తనాలు రైతుభ రోసా కేంద్రంలో ప్రభుత్వం అందచేస్తే నాణ్యమైన విత్తనాలు అందేవి కదా అని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌బికెలో దొరకకపోవడంతో రైతులు వ్యాపారుల దగ్గర వారిచ్చిన ధరలకు కొనుగోలు చేస్తూ నష్టపోతున్నామని భాదపడుతున్నారు.

హెలికాప్టర్ చక్కెర్లతో హడలెత్తిపోతున్న ప్రజలు

మిడుతూరు, జూన్23, ప్రభాతవార్త ; మండలంలోని చింతలపల్లి, కాజీపేట, దేవనూరు గ్రామాల పరివాహ ప్రాంతాల్లో హెలికాప్టర్లు తరచుగా చక్కర్లు కొట్టడంతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఈ గ్రామాల పరిధిలోని ప్రాంతాల్లో మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం సన్నద్ధం కావడంతో ప్రజలు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల వందలాది మంది రైతులు నంద్యాల జిల్లా కలెక్టర్ జిలానీని కలిసి తమ గోడు వెల్లబోసుకోగా అంతా ప్రాథమిక దశలో ఉంది కాబట్టి ఎవరూ ఆందోళన చెందకండి అంటూ వారికి కలెక్టర్ హామీ ఇచ్చారు. అయితే మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణం తలపెట్టిన ప్రాంతంలో మూడు రోజులుగా హెలికాప్టర్‌లో చక్కర్లు కొట్టడం, ఒకరోజైతే ఏకంగా నాలుగైదు హెలికాప్టర్లు చక్కర్లు కొట్టినట్లు గుర్తించిన ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. హెలికాప్టర్ల ద్వారా సర్వే నిర్వహిస్తున్నారని అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఈ హెలికాప్టర్‌లో సంచారం ప్రజల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇవి సర్వేకి సంబంధించినవా లేదా సోలార్ కంపెనీకి సంధించిన అనే విషయం ముందు తెలియాల్సిన అవసరం ఉంది.

జగనన్న సురక్ష ద్వారా అర్హులైన అందరికి సంక్షేమ లబ్ది - కలెక్టరు

నంద్యాల,జూన్ 23,ప్రభాతవార్తప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నూతనంగా ప్రవేషపెట్టిన జగనన్న సురక్ష ద్వారా అర్హులైన ప్రతి లబ్దిదారునుకి సంక్షే పలాలు వర్థిస్తాయని జిల్లా కలెక్టరు మనజీర జిలానిసామూన్ అన్నారు. శుక్రవారము తాడేపల్లి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకాన్ని లాంచరంగా ప్రారంబించగా దానిని వీడియో కాన్ఫరెన్సు ద్వారా కలెక్టరు వీక్షించారు అనంతరము అయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులై వుండి ఏ ఒక్కరూ లబ్ది పొందకుండా మిగిలిపోకూడదనే ప్రదాన లక్ష్యంతో ఏ చిన్న సమస్య వున్నా పరిస్కరించాలనే చిత్త శుద్దితో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని కలెక్టరు చెప్పారు. సురక్ష పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 15004 గ్రామ వార్డు సచివాలయాల పరిదిలో నెలరోజుల పాటు నిర్వహించే కార్యక్రమాన్ని వర్చువల్ విదానములో సియం ప్రారంబించారన్నారు.సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి పొందాలని పొందకుండా మిగిలి పోకూదని తపన తాపత్రయముతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ప్రభుత్వం చిత్త శుద్ది ఈ జగనన్న సురక్షలో పరిస్కరిస్తుందని చెప్పారు. నెల రోజుల పాటు అన్ని గ్రామా వార్డు, సచివాయాల్లో టీం సభ్యులు తిరిగి పరిస్కరిస్తారని చెప్పారు. ఏ సమస్య ఉన్న అక్కడిక్కడే పథకాల సమస్యల పరిస్కారము చేస్తారని చెప్పారు. అలాగే అవసరమైన వారికి అవసరమైన సర్టిపికెట్లు (జనమరణకుల ,సిసిఅర్సి,రేషన్ కార్డు డివిజన్,హౌస్‌హెల్డరు డివిజన్ ఖన్‌కంమొదలైన దృవపత్రాలను) అందించనున్నట్లు కలెక్టరు చెప్పారు. కుల,మత,వర్గ పాఇర్టలకు అతీతంగా లంచాలకు వివక్షకు తావులేకుండా నూటికి నూరు శాతము సంతృప్తి స్థాయిలో పారదర్శకముగా సంక్షేమ పలాలు అందించాలన్నదే ఈకార్యక్రమము ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు.

2లో

టిజి భరత్ సమక్షంలో టిడిపిలో చేరిక

కర్నూలు న్యూసిటి,జూన్ 23, ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు గెలువకపోతే రాష్ట్రంలో అభివృద్ధి ఉండదని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జీ టీజి భరత్ అన్నారు. నగరంలోని 48 వార్డులోని అమీర్ హైదర్ ఖాన్ నగర్ వాసులు తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి నేతలు జహింగీర్ బాష, ఇబ్రహిం, మోహబూబ్ అధ్వర్యంలో అన్వర్, ఖాజా, అచారి తదితరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టిజి భరత్ వారికి టిడిపి కండువాలు కప్పివారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన భవిష్యత్తుకు గ్యారెం టీ పేరుతో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిశారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలు అభివృద్ధి చేస్తానని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామి ఇచా ్చరు. టిడిపి గెలిస్తే ఏవిధంగా అభివృద్ధి సంక్షేమం ఉంటుందో ఇంటింటికి తిరిగి వివరించారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే రాష్ట్రంలో చంద్రబాబు రావాలని, కర్నూలులో తాను ఎమ్మెలే ్యగా గెలువాల్సిన అవసరం ఉందన్నారు. తన తండ్రి కర్నూలును ఎంతో అభివృద్ధి చేశారని తాను అంతకంటే ఎక్కువ అభివృద్ధి చేస్తానని హామి ఇచా ్చరు. కర్నూలు అభివృద్ధి కావాలంటే తనను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

వార్తకు వార్షికోత్సవ శుభాకాంక్షలు....
వార్త 27th ANNIVERSARY
నిజాలు నిర్భయంగా రాస్తు
గత

బిజేపి అధికారంలోకి వస్తే రాయలసీమ

ప్రాజెక్టులు పూర్తి చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి) : అప్పటి టిడిపి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లను కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్మిస్తే వాటిని ప్రజలకు చేరవేయకుండా పాలన చేతకాక వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత టిడ్కో ఇళ్లను ఇవ్వకుండా జగనన్న ఇళ్లు అంటూ ఎక్కడి గృహాలను అక్కడే వదిలివేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎంఎస్పీ ధరలను రెండు సార్లును పెంచి పత్తి రైతులకు ఆదాయాన్ని రెట్టింపు చేసిందన్నారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే, ప్రతిపక్ష మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ ఏకమై పట్టణంలో దోచుకొవడం తప్ప ఏలాంటి అభివృద్ధి పనులు చేయడం లేదన్నారు. బిజేపి అధికారంలోకి వస్తే తాగు, సాగునీరుతో ఎమ్మిగనూరు నియోజక వర్గాన్నా సస్యశామలం చేస్తామన్నారు. ఆదేవిధంగా కేంద్ర ఐటి శాఖ మంత్రి దేవుసిన్హా చౌహాన్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో దేశంలోని ప్రజలందరికి రెండు వ్యాక్సీన్లు అందచేసి ప్రాణపాయాల నుండి కాపాడారని , అధికారం వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఎక్కడ చూసినా హిందు దేవాలయాల నందు కూల్చీ వేయడం , లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం తగలబెట్టి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. కావున ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చేస్తున్న అభివృద్ధి దేశం నలుమూలల వ్యాపించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాబోయే రోజుల్లో బిజేపి పార్టిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే పనులు దొరక్క ఖాళీగా ఉన్న ప్రజలకు ఉచితంగా ఆహార దాన్యాలను అందచేశారు. జాతీయ కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ వస్తే జాబు వస్తుందని ఆశ పెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు జాబ్ ఇవ్వలేదు గాని రాష్ట్రంలో గంజాయితో యువతను మత్తులోకి దించారన్నారు.

ప్రకృతి ఇస్తున్న ఉచిత ఇసుకను పేదోడు కట్టుకునే ఇళ్ల నిర్మాణాలకు ఇవ్వకుండా వారి ఆదాయం పెంచుకునేందుకు ఇసుకను డబ్బులకు అమ్ముకుంటున్నారు. దశల వారిగా మద్యపాన నిషేదం చేస్తానని చెప్పి ప్రభుత్వమే నేరుగా ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మందు బాబుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఎద్దేవ చేశారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టి రుణాలు మంజూరు చేసి, నష్ట పోయిన రైతులకు కూడ నష్ట పరిహారం చెల్లిస్తుంటే.. అధికార పార్టీ మాత్రం కేంద్రం నిధులతో రాష్ట్రంలోని రైతులను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో బిజేపి రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేంద్ర ప్రబుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) : రాజస్థాన్ లాంటి ఎడారి ప్రాంతంలో సైతం పంటలు పండిస్తున్నారని కానీ కర్నూలు జిల్లాలో మాత్రం ప్రతి సంవత్సరానికి 2 లక్షల వలసలు చూస్తున్నామని, ఇక్కడ భూగర్భ జలాలను పెంచే చర్యలు తీసుకుంటే వలసలు నివారించవచ్చని ఏ విధంగా భూగర్భ జలాలను పెంచొచ్చు అనే అంశంపై అధ్యయనం చేయాలని భూగర్భ జల శాఖ, డ్వామా అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ పాణ్యం శాసనసబ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రస్తావించిన సల్కాపురం, గోకులపాడు, మార్కాపురం గ్రామాల రైతులకు సంబంధించిన పాస్ బుక్ లలో నమోదైన మాగాణి తొలగించే అంశంలో స్పందిస్తూ, ఈ అంశంపై ఉన్నతాధికారులతో మాట్లాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, జడ్పి సిఈఓ నాసర రెడ్డి, దిశా కమిటీ సబ్యులు ఇల్లూరి నరసింహ, రమేష్, రమేష్ గుప్తా, కృష్ణారెడ్డి, రాజు, సుంకన్న, వాణి పుష్పలత, స్వరూప రాణి, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

' కాడెద్దులు కరువాయో .. సేనుబీడాయో ..'

(మొదటి పేజీ తరువాయి) : ఎద్దులు, పశువులను కొందామంటే పోషణ భారంగా మారిందని రైతులు వాపోతున్నారు. గత నాలుగైదు సంవత్సరాలుగా నెలకొన్న వర్షాభావ పరిస్తితులు అన్నదాతను కోలుకోలేని దెబ్బతీశాయి.పేరం నాగేశ్వరరెడ్డి (మోతుబరి రైతు):- గతంలో ప్రతి ఇంటిలోను పశువులు కనపడేవి. కానీ నేడు చాలావరకు పశువులు ఎద్దులు పోషించే వారే లేకుండా పోయారు. దీనికి పశుపోషణ భారం కావడమై ప్రధాన కారణం.ఓబయ్యయాదవ్ రైతు(కోరుమానుపల్లి):- పచ్చగడ్డి కరువు కావడంతో పాటు, పశుగ్రాసం ధరలు విపరీతంగా పెరగడం పశువుల పెంపకానికి అటంకంగా మారింది. ఎద్దులు, పశువుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వం పశుపోషణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

మద్యం మత్తులో హత్య....

(మొదటి పేజీ తరువాయి) : కోసిగి మండలం కందుకూరు గ్రామానికి చెందిన రామలింగడు, పట్టణంలోని తిరుమలనగర్ కాలనీకి చెందిన జగన్నాథరెడ్డి, అలసుందగుత్తి గ్రామానికి చెందిన జయరామిరెడ్డి, క్రాంతినగర్‌కు చెందిన రామకృష్ణలు స్నేహితులు. వీరు ఐదు మంది కలిసి చాలాసార్లు మద్యం సేవిస్తుంటారని చెప్పారు. ఈ ఐదు మందిలో శంకర్ అనే వ్యక్తి ఎస్సీ వర్గానికి చెందిన వాడని, చాలాసార్లు మద్యం మత్తులో నలుగురిని కించపరిచేవిధంగా అవహేళన చేస్తూ మాట్లాడేవారని చెప్పారు. అంతేగాకుండా బయట వ్యక్తుల వద్ద కూడా వారిని హేళనగా మాట్లాడేవాడని, దీంతో ఆ నలుగురు మమ్మల్ని హేళన చేయవద్దు అని చెప్పినా కూడా శంకర్ పట్టించుకోలేదన్నరు. శంకర్ తాను ఇంతే ఇలానే ఉంటాను ఏమి చేస్తారని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పేవాడన్నారు. శంకర్‌కు ఎలాగైనా బుద్ధి చెప్పాలని మాట వినకుంటే చంపాలని ఆ నలుగురు ఓ పథకం నిర్ణయించుకున్నారని చెప్పారు. ఈనెల 19వ తేదీన శంకర్‌ను మద్యం తాగడానికి ఆ నలుగురు ఉదయం రామకృష్ణ ఆటోలో ఎమ్మిగనూరు బైపాస్ వద్దకు చేరుకున్నరు. అక్కడ మద్యం సేవిస్తూ శంకర నీవు మా గురించి ఎక్కడా చెడుగా ఆట్లాడొద్దు, మంచిగా ఉండాలని చెప్పారు. నేను మానుకోను అని మద్యం మత్తులో మాట్లాడాడని తెలిపారు. ఆ నలుగురు మద్యం మత్తులో మాదిగ నా కొడకా.. మాతోనే మందు తాగి మాకే ఎదురు మాట్లాడతావా నిన్ను చంపితే దిక్కెవరని తిట్టారన్నారు. అక్కడ శంకర్ అల్లుడు ఉన్నందుకు పథకం ప్రకారం చంపలేకపోయారన్నారు. ఆటోలో తిరిగి ఎమ్మిగనూరు బైపాస్ వద్ద మారెమ్మ గుడి సమీపంలో ఆటోను ఆపి పథకప్రరకారం రామలింగడు ఆటో దిగి అక్కడున్న కట్టె తీసుకొని మారెమ్మ గుడి దగ్గరకు వచ్చి ఉండగా శంకర్, జయరామిరెడ్డిలు ఆటోలోనే కూర్చొని ఉన్నారన్నారు. జయరామిరెడ్డి, రామలింగడుకు సైగ చేయగా రామలింగడుకు ఎదురుగా వస్తున్న శంకర్‌ను వెంట తెచ్చుకున్న కర్రతో గట్టిగా తలపై కొట్టారన్నారు. శంకర్ వెంటనే కిందకు పడిపోయాడని, కింద పడిపోయినప్పుడు కూడా అనేకసార్లు కర్రతో బాదడం జరిగిందన్నారు. శంకర్ చనిపోయాడని తెలుసుకున్న తర్వాత వారు అక్కడి నుంచి పరారయ్యారు. గమనించిన స్థానికులు అపస్మారకస్థితిలో ఉన్న శంకర్‌ను ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించగా, మెరుగైన చికిత్సల కోసం కర్నూలుకు రెఫర్ చేశారు. కర్నూలనులో చికిత్సల నుంచి కోలుకోలేక ఈనెల 20వ తేదీన చనిపోయినట్లు తెలిపారు. కేసు నమోదు అయినట్లు తెలుసుకున్న ఆ నలుగురు లాయర్‌ను కలవడానికి వెళ్తుండగా శుక్రవారం త్రీటౌన్ సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బందితో కలిసి అరెస్టు చేసినట్లు వెల్లడించారు. కేసును నాలుగు రోజుల్లో చేధించిన సీఐ నరసింహరాజు, ఎస్ఐలు చిన్న పీరయ్య, జైశేఖర్‌లను డీయస్పీ అభినందించారు.

- సీసీ కెమెరాలతో కేసు చేధింపు స్థానిక ఎమ్మిగనూరు బైపాస్ వద్ద మారెమ్మ గుడి దగ్గర శంకర్‌ను అతి దారుణంగా మద్యం మత్తులో రామలింగడు కట్టెతో కొట్టిన సంఘటన ఈనెల 19వ తేదీన సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. సీసీ కెమెరాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించడంతో ఆ నలుగురు పథకం ప్రకారమే చేసినట్లు నిర్ధారణ అయ్యి, కేసును చేధించారు. కేసును చేధించిన పోలీసులను జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్ అభినందించారు.

రైతు(లకు) భరోసా (ఇవ్వని)కేంద్రాలు..!

(మొదటి పేజీ తరువాయి) : మాటలకే పరిమితమైన వ్యవసాయాధికారులు :- రైతు సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు ఆర్‌బికెలో రైతులకు కావాల్సిన ప్రతీది దొరుకుతుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. దానికి తోడు ఆర్‌బికెలో దొరికే విత్తనాలు నాణ్యమైనవని చెబుతున్నారు. కానీ ఆర్‌బికె సెంటర్‌లో మాత్రం వేరుశనగ విత్తనాలు మినహా వేరే విత్తనాలు దొరకకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆర్‌బికెలో దొరకకపోవడంతో మార్కెట్‌లో తమకు కావాల్సిన విత్తనాలు కొనుగోలు చేసేందుకు వెళితే వ్యాపారస్తులు అధిక ధరలకు విక్రయించి రైతులను నిలువునా దోచుకుంటున్నారని రైతుల ఆరోపణ. తమకు కావాల్సిన విత్తనాలు కావాలంటే తమ దగ్గర లేవు వేరే దగ్గర తెప్పించి ఇస్తామని ఇలా తెప్పిస్తే ధర ఎక్కువ అవుతుందనే మాటలు చెప్పి ఆ విత్తనాలు విక్రయించి వాటికి బిల్లులు కూడా ఇవ్వకుండ విత్తనాలను విక్రయిస్తూ వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటూ రైతులను నిలువుదోపిడి చేస్తున్నారు.

నకిలీ విత్తనాలతో మోసపోతున్న రైతులు :- రైతన్నలు అధిక పంట దిగుబడి తేవాలనే ఉద్దేశ్యంతో మంచి విత్తనాలు సాగు చేయాలని విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. అయితే ఒక ఏడాది సాగు చేసిన పత్తి విత్తనాలు మరో సంవత్సరం కొనుగోలు చేయడానికి వెళితే ఆ విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. ఒకవేళ గత ఏడాది తక్కువ ధర ఉంటే ఆ విత్తనాలు స్టాక్ లేవని సాకులు చెబుతూ నీకు అవే కావాలంటే అధిక ధర తప్పదని చెప్పి రైతులకు విక్రయించి బిల్లులు ఇవ్వకుండ సొమ్ము చేసుకుంటున్నారు. దానికి తోడు ఇచ్చిన విత్తనాలలో నాణ్యత లేకుండ నాసిరకం విత్తనాలు ఇస్తూ రైతన్నను నిలువెత్తున మోసం చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. వ్యవసాయాధికారులు నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేయడంలో మాత్రం విఫలం చెందారని రైతు కార్మిక సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. **మిర్చి విత్తనాల ధర ఘాటు :-** రైతన్నలు గత ఏడాది మిరప పంట సాగు చేసిన రైతులకు మిర్చి ధర కలిసి రావడంతో అధిక ధరలకు మిరపకాయలను విక్రయించారు. ఎన్నడూ లేనివిధంగా మిర్చి ధర పలకడంతో రైతన్నలు ఈ ఖరీఫ్ సీజన్‌లో కూడా మిర్చి పంట సాగు చేసేందుకు ఎక్కువ మక్కువ చూపు తున్నారు.దీంతో దీన్ని ఆసరాగా మార్చుకున్న మిర్చి విత్తన వ్యాపారస్తులు అమాంతంగా ధరలు పెంచి రైతులకు విక్రయిస్తున్నారు. రైతన్నలు బిల్లులు ఎమ్మార్పీ ధరలకు ఇవ్వండి అని అడిగితే అలాంటి వారికి విత్తనాలు లేవంటూ సాకులు చెప్పి పంపుతున్నారు. అదే వ్యాపారస్తులు చెప్పిన ధరలకు కొనుగోలు చేస్తా మంటే నీకు ఏరకం విత్తనాలు కావాలంటూ అవి ఇస్తూ బిల్లు ఇవ్వకుండ అధిక ధరలకు విక్రయించి మూ డు పువ్వులు..ఆరు కాయలుగా..వారి వ్యాపారం కొనసాగిస్తున్నారు. వ్యవసాయాధికారులు ఇప్పటికైనా ఇలాంటి వ్యాపారస్తులపై నిఘా పెట్టి అలాంటి దుకాణాలను సీజ్ చేస్తే బాగుంటుందని రైతులు కోరుతున్నారు. రైతులకు విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలం : తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యన్నరాష్ట్ర ప్రభుత్వం రైతులకు విత్తనాలు,ఎరువులు అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యన్న అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు కానీ ఆ రైతుభరోసా కేంద్రాలతో రైతులకు మాత్రం ఎలాంటి ఉపయోగం లేదని ఆరోపించారు. కనీసం రైతులకు కావాల్సిన విత్తనాలు కూడా దొరకడం లేదని వైకాపా ప్రభుత్వం మాత్రం ఆర్‌బికెల్లో అన్ని దొరుకుతాయని చెబుతూ మాటలకే పరిమితమైందని ఈ ఖరీఫ్ సీజన్‌లోనైనా ప్రభుత్వం రైతుభరోసా కేంద్రంలో రైతులకు కావాల్సిన విత్తనాలు,ఎరువులను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జగనన్న సురక్ష ద్వారా అర్హులైన అందరికి సంక్షేమ లబ్ది - కలెక్టరు

(మొదటి పేజీ తరువాయి) : దేశంలో ఎక్కడలేని విదముగా ప్రతి ఇంటికివెళ్లి సమస్యలేమైన ఉంటే తెలుసుకుని పరిస్కారము చూపంచే దిశగా చేస్తున్న విన్నూతన కార్యక్రమన్నారు.దీనిలో జిల్లాఓని అందరు ప్రజాప్రతినిదులు అదికారులు సమన్వయముతో బాద్యతతో విజవంతము చేయాలని కోరారు.

జగనన్న సురక్ష నిర్వహణ ఇలా : వాలంటర్లు సచివాలయసిబ్బంది ప్రజాప్రతినిదులు జగనన్న మీద జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ అబిమానము ఉన్న ఉత్సాహవంతులతో కూడిన టీమ్ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిని సందర్శిస్తుందన్నారు. అర్హులై ఉండి ఎక్కడైన లబ్ది అందిన వారుంటే వారికి గుర్తించి సమస్య పరిస్కారానిక కావల్సిన పత్రాలు సేకరిస్తారు వారికేమైన కుల,అదాయ,జనన మొదలైన సిర్టిపికెట్లు అవసరమైతే వాటికి అవసరమైన పత్రాలను పూర్తి చేస్తారు.

సంతృప్తిస్థాయిలో సమస్యలకు పరిస్కారము అందేలా : ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సచివాలయానికి తీసుకెళ్లివాటిని అక్కడ సమర్పించిన టోకెన్ నెంబరు సర్వీసు రిక్వెస్ట్ నెంబరు తీసుకుని వాటిని తిరిగి ఇంటివద్దకే వెళ్లి అందచేస్తారు.ఈక్యాంపులు ఎప్పుడు,ఎక్కడ నిర్వహిస్తారో ముందుగనే తెలియ చేస్తారు.ఆ రోజు దగ్గనుండి క్యాంపు వద్దకు తీసుకుని వెల్తారు సమస్య పరిస్కారమైయేలా పర్యవేక్షణ చేస్తారు.

జూలై1 నుండి క్యాంపుల నిర్వహణ : మండల స్థాయి అదికారులైన తహశీలుదారు, ఈఓర్డిఒకటీమ్‌గా యంపిడిఓ డిప్యుటి తహశీలుదారు రెండో టీమ్‌గా ఏర్పడి సచివాలయంలో ఒక రోజు పూర్తిగా గడిపేలా చూస్తారు జూలై 1నుంచి ప్రతి సచివాలయంలో క్యాంపు నిర్వహించి అక్కడిక్కడే పథకాల సమస్యలను పరిస్కరించడముతో పాటు సేవా చార్జిలు లేకుండా అవసరమైన సర్టిపికెట్లు అందిస్తారు

1902 హెల్ప్‌డెస్కు ద్వారా సేవలు : వాలంటర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రజాప్రతినిదులు ఇళ్లను సందర్శించినప్పుడు ఇంటి యజమాని ఇంటి వద్ద లేక పోయినప్పటికి వారికి సమీపంలో క్యాంపు జరిగే రోజు నేరుగా అక్కడకు వెళ్లినట్లయితే వాలంటర్లతో కూడిన టీమ 1902 హెల్ప్ డెస్కు ద్వారా అవసరమైన సహాయం అందిస్తారని చెప్పారు.

మలేరియా నియంత్రణపై ర్యాలీ

శిరివెళ్ల, జూన్ 23, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నందు శుక్రవారం మలేరియా నియంత్రణ మాసోత్సవం డా.విజయ్‌కుమార్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యశాల నుంచి గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విజయ్‌కుమార్ మాట్లాడుతూ మలేరియా నివారణపై పలు సూచనలు, సలహాలు తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని గ్రుడ్డు లార్వ ప్యూపా దశలో నివారణ చర్యలు తీసుకుంటే దోమల ఉత్పత్తి అరికట్టవచ్చుని ఆయన తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఎంఓ వరప్రసాద్‌రెడ్డి, సబ్ యూనిట్ అఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి గెలుపును ఏవరు అపలేరు

-భవిష్యత్తు గ్యారెంటీ ప్రజల్లోకి తీసుకెళ్తాం

నంద్యాల, జూన్ 23, ప్రభాతవార్త: గత నాలుగు సంవత్సరాల కాలంగా వైసీపీ పాలనపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని వైసీపీని బంగాళఖాతంలో కలిపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నాయని టిడిపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 10 వార్డులోని ఇంచార్జీ బి గోవిందనాయుడు అధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బరాయుడు పార్టీ కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారెంటీ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టోకు పేద ప్రజలు, బిసిలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు చాల ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. వార్డులో నాయకులు ప్రజలను సంప్రదిస్తుంటే విఫరీతమైన స్పందన వస్తుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో గ్యాస్ రేట్లు, ఆర్టీసి చార్జీలు, విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు విఫరీతంగా పెంచి ప్రజల పాలిట శాపంగా మారిన ఈ సైకో ప్రభుత్వాన్ని తరిమికొట్టెందుకు నంద్యాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజల పాలిట శాపంగా మారి రూ.10లు ప్రజలకు ఇచ్చి రూ.100లు దోచుకుంటున్నారని బటన్‌నొక్కుడు ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రం అప్పులపాలయిందని పేర్కొన్నారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మణియార్ ఖలీల్, గ్రామ వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

అహోబిల పీఠాధిపతి జన్మదిన వేడుకలు

ఆళ్లగడ్డ, జూన్ 23, ప్రభాతవార్త: ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీవాన్ చటగోప శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామివారి 68వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలు అహోబిల దేవస్థాన ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాలస్వామి అహోబిల దేవస్థాన వేదపండితుల బృందం ప్రతిసంవత్సరం అనవాయితీ ప్రకారం అహోబిలం నుంచి ప్రత్యేకంగా ఆయనకు మర్యాదలను తీసుకెళ్లి పీఠాధిపతికి సమర్పించారు.

మట్టి నమునాలను సేకరించాలి - ఏవో

అవుకు, జూన్23, ప్రభాతవార్త: అవుకు మండలం చెర్లోపల్లె గ్రామంలోని రైతుభరోసా కేంద్రాన్ని శుక్రవారం అవుకు మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌హక్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెర్లోపల్లె గ్రామంలో మట్టినమునాలు సేకరించాలని గ్రామ వ్యవసాయ సహాయకులు స్టీఫెన్‌కు సూచించారు.అనంతరం రైతుభరోసా కేంద్రంలోని ఎరువుల స్టాక్‌ను పరిశీలించి ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.రైతుభరోసా కేంద్రంలో 20:20:0:13 మరియు డీఏపీలు అందుబాటులో ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

9 రోజుల పాటు పలు రైళ్లు రద్దు

నంద్యాల విద్య,జూన్ 23, ప్రభాతవార్త: గుంటూరు - గుంతకల్లు రైల్వే డబ్లింగ్ పనుల్లో భాగంగా తర్లుపాడు స్టేషన్ నుంచి జంగం పొట్ల కృష్ణాపురం వరకు జరుగుతున్న పనుల దృష్ట్యా 9 రోజుల పాటు పలు రైళ్ళను రద్దుచేస్తున్నట్లు గుంటూరు డివిజన్ రైల్వే అపరేషన్ మేనేజర్ కిరణ్‌కుమార్ తెలిపారు. జూన్ 27 నుంచి జూలై 5 వరకు రద్దుకాబడిన రైళ్లు. 17728 గుంటూరు - డోన్, 17261 గుంటూరు-తిరుపతి, 17251 గుంటూరు-కాచిగూడ, 17254 గుంటూరు-హైదరాబాద్ డోన్ వరకు మాత్రమే, 07067 మచిల్నిపట్నం-కర్నూలు, జూన్ 28 నుంచి జూలై 6వ తేది వరకు రద్దుకాబడిన రైళ్లు, 17227 డోన్-గుంటూరు, 17267 తిరుపతి-గుంటూరు, 17252 కాచిగూడ-గుంటూరు, 17253 హైదరాబాద్-గుంటూరు, 07068 కర్నూలు-మచిల్నిపట్నం, జూలై 3 నుంచి జూలై 5 వరకు రద్దు కాబడిన రైళ్లు . 17329 హుబ్లి-విజయవాడ, 17225 విజయవాడ-హుబ్లి, 17215 మచిల్నిపట్నం -ధర్మవరం, జూలై 4 నుంచి జూలై 6 వరక ఉ రద్దుకాబడిన రైళ్లు. 17330 విజయవాడ-హుబ్లి, 17226 హుబ్లి-విజయవాడ, 17216 ధర్మవరం-మచిల్నిపట్నం రైళ్ళను రద్దుచేస్తున్నట్లు ప్రయాణికులు గుర్తెరిగి తమ ప్రయాణాలు ఇతర రూట్‌లలో మార్చుకోవాలని ఆయన కోరారు.

ఉపాధి నిధులతో మండల అభివృద్ధికి తోడ్పాటునందించండి

:- కర్నూలు మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ

కర్నూలు రూరల్,జూన్ 23,ప్రభాతవార్త : మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి నిధులతో మండల అభివృద్ధికి తోడ్పాటునందించాలని కర్నూలు మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నందు సునాయన ఆడిటోరియంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం (దిశ) కమిటీ చైర్మన్,కర్నూలు పార్లమెంట్ సభ్యులు సంజీవ్‌కుమార్,జిల్లా కలెక్టర్ సృజన,ఎమ్మెల్సీ మధుసూదన్,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జి సుధాకర్ ప్రజా ప్రతినిధుల సమక్షంలో జరిగింది. ఈ సమావేశంలో ఎంపిపి వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని వివిధ గ్రామాల్లో పొలాలకు వెళ్లే దారులను రోడ్లుగా అభివృద్ధి పరచాలని అలాగే రేమట మీదుగా కొత్తకోట వరకు ఆర్‌అండ్‌బి శాఖ వారు రోడ్డు వేయాలని కలెక్టర్ సృజన,కమిటీ చైర్మన్ డాక్టర్ సంజీవ్‌కుమార్‌లను ఆమె కోరారు. అలాగే బసవాపురం నుండి ఉల్చాల వరకు మంచినీటి పైప్‌లైన్ ఉంది కానీ దానితో మంచినీటి సరఫరా జరగడం లేనందున కొత్త మోటర్ వేసి మంచినీటి సరఫరాకు సహకరించాలని ఆమె వారిని కోరారు. జిల్లా కలెక్టర్ సృజన ఈ సమస్యలపై తక్షణమే స్పందించి ఈ సమస్యలను పరిష్కారం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఉన్నతాధికారులు,దిశ కమిటీ మెంబర్లు,ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్.

- యువత అన్ని రంగాల్లో రాణించాలి

కౌతాళం, జూన్23, ప్రభాతవార్త ; యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉన్నదని, యువత అన్ని రంగాల్లో రాణించాలని టీడీపీ జిల్లా కార్యదర్శి కొట్రేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మండలంలోని ఉరుకుంద గ్రామంలో యువకులకు కొట్రేష్‌గౌడ్ క్రికెట్ కిట్‌ను పంపిణీ చేశారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని, క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హుసేని, నరసింహులు, శివప్పగౌడ్, ప్రకాష్, హరి, ఓబుళాపురం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా రోడ్డు నిర్మాణం పబ్లిక్ గ్రీవియన్స్ పోర్టల్‌లో ఫిర్యాదు

నందికొట్కూరు,జూన్ 23,ప్రభాతవార్త: కర్నూలు-గుంటూరు రహదారి విస్తరణలో భాగంగా గార్లేయపురం వద్ద చేపట్టిన రోడ్డు నిర్మాణపు పనులు అర్ధాంతరంగా నిలిపి వేయడం వలన ప్రజల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని దీనిపై పబ్లిక్ గ్రీవియన్స్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసినట్లుగా నందికొట్కూరు మాజీ ఎం.పి.పి.వీరం ప్రసాదరెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతు మూడు నెలల క్రితం ప్రారంభమైన రోడ్డు పనులు భూ సేకరణలో సమస్యలు ఎదురు కావడంతో నిలిచి పోయాయన్నారు. అప్పటి నుండి ఈ మార్గంలో ప్రయాణం చేసే ప్రయాణికులు, వృద్దులు, గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా సంభంధిత ఉన్నతాధికారులు ఈ సమస్య తీవ్రతను గుర్తించి చర్యలు తీసుకొవాలని ఆయన కోరారు.

విధ్యుత్ చార్జీలు తగ్గించక పోతే చంద్రబాబుకు పట్టిన గతే జగన్‌కు పడుతుంది

నందికొట్కూరు,జూన్ 23,ప్రభాతవార్త: రాష్ట్రంలో విపరీతంగా పెంచిన విధ్యుత్ చార్జీలు వెంటనే తగ్గించకపోతే చంద్రబాబునాయుడుకు పట్టిన గతే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పడుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు తెలిపారు.శుక్రవారం స్తానిక పార్టీ కార్యాలయంలో విధ్యుత్ చార్జీల పెంపుదలపై పక్కీర్‌సాహెబ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు 2000 సంవత్సరంలో ఆనాటి టిడిపి ప్రభుత్వం సి.యం.చంద్రబాబునాయుడు ప్రపంచ బ్యాంక్ షరతులకు తలవంచి విధ్యుత్ సంస్కరణలు తెచ్చారని డిస్కో, ట్రాన్స్‌కో జోన్కో పేరుతో విధ్యుత్ రంగాన్ని మూడు ముక్కలు చేసి ప్రజలపై భారాలు మోపారని వాటికి వ్యతిరేకంగా ఆనాడు కాంగ్రెస్‌తో కలిసి వామపక్షాలు ఆంధోళనలో పాల్

చెక్‌పోస్టులను సైతం దాటవేస్తున్న వెదురు అక్రమణదారులు

– వాహనాలు వచ్చేటప్పటికి చెక్‌పోస్టు సిబ్బంది ఎక్కడికి వెళ్తున్నారు...

శిరివెళ్ల, జూన్ 23, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా అటవీశాఖకు సంబంధించిన చలమ రేంజ్‌లో గత కొద్ది రోజులుగా గాజులపల్లె, ఆంజనేయ కొట్టాల, పచ్చర్ల, పలు బీట్‌లలో రాత్రి 12 గంటల నుంచి 1 గంట సమయంలో ఆంజనేయ కొట్టాల నుంచి సుమారు 7 బోలేరాలో పట్టుడు కర్రలు, దొమతెర కర్రలు అక్రమంగా తరలిస్తున్న సమాచారం. అదేవిధంగా పచ్చర్ల బీట్ నుండి రాత్రి 10 నుంచి 11 గంటల సమయంలో ఒక ఐషర్ బండి ద్వారా వెదురు కర్రలు దొరబావి గుండా ద్వారా లోడ్ చేసుకోవడానికి అడవిలోకి ప్రవేశిస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా అయా రేంజ్ బీట్ అధికారులు మాకేమి తెలియదన్నట్లు వ్యవహరిస్తున్నారని అరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా అటవీశాఖకు సంబంధించిన చెక్‌పోస్టులను కూడ స్వేచ్ఛాగా దాటుతున్నట్లు వెదురు అక్రమరవాణా వాహనాలు వచ్చేసరికి అక్కడున్న సిబ్బందికి ముందుగానే ఇలా మా బండ్లు వస్తున్నాయని అని తెలియజేయడం వల్ల బండి వచ్చే సమయానికి నిఘా పక్కదాని పడుతున్నట్లు అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి.

భవిష్యత్తు గ్యారెంటీ బస్సుయాత్రకు జిల్లాలో 12 మందిని ఎంపిక చేసిన టిడిపి నాయకత్వం

నంద్యాల, జూన్ 23, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా టిడిపి పార్టీని రాబోయే ఎన్నికల్లో గెలుపుకోసం భవిష్యత్తు గ్యారెంటి పేరుతో బస్సు యాత్ర ఏర్పాటు చేశారు. దీనికి జిల్లాలో 12 మందిత ఒక కమిటీని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌లు ప్రకటించారు. నంద్యాల జిల్లాకు పోల్యూట్‌బ్యూరో సభ్యుడుగా ఉన్న ఎన్ఎండి ఫరూక్‌ను టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డిని, ఎంపీగా పోటీచేసిన మాండ్ర శివానందరెడ్డిని, మాజీ ఎమ్మెల్యే ఏరాసు ప్రతాపరెడ్డిలను ఎంపిక చేశారు. రాష్ట్ర కమిటీలో బాధ్యులుగా ఉన్న రాష్ట్ర సెక్రెటరీలు అయిన నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, వి రామచంద్రరావు, గడ్డం రామకృష్ణారెడ్డి, వై నాగేశ్వర్‌యాదవ్, మద్దూరు రామకృష్ణ, జిల్లెల శ్రీరాములు, ఎవిఆర్ ప్రసాద్, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ముస్తాక్ అహమ్మద్‌లను ఎంపిక చేశారు. వీరు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో టిడిపి బస్సుయాత్ర రూట్‌మ్యాప్‌ను ఖరారు చేసి ప్రజల్లో గెలుపు అవకాశాలను తెలిపేందుకు కార్యకర్తలతో సమాయత్తం అవుతున్నట్లు తెలిపారు.

ఇస్కాన్ భక్తుల నగర సంకీర్తన

ఆళ్లగడ్డ, జూన్ 23, ప్రభాతవార్త: ఆళ్లగడ్డ పట్టణంలో శుక్రవారం శ్రీ రాధకృష్ణ మందిరం భక్త బృందం నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. అహోబిలం సమీపంలో ఉన్న ఇస్కాన్ మందిరం నిర్వాహకులు కృష్ణచంద్ర ప్రభు అధ్వర్యంలో ఆళ్లగడ్డలోని స్థానిక టిబి రోడ్డులో నగర సంకీర్తనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీకృష్ణ భగవానుని లీలా విశేషాలను ప్రజలకు తెలియజేస్తు మహిళలు గానం చేస్తు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

భవిష్యత్తుకు గ్యారెంటి నినాదంతో బస్సుయాత్ర

కల్లూరు, జూన్ 23, ప్రభాతవార్త: భవిష్యత్తుకు గ్యారెంటి నినాదంతో తెలుగు దేశం పార్టీ బస్సుయాత్రకు శ్రీకారం చుట్టినట్లు టిడిపి నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బస్సుయాత్రలో టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, పాణ్యం నియోజకవర్గ ఇంచార్జీ గౌరు చరితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ కోట్ల సుజాతమ్మలు తొలిదశ మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర కమిటీ దిశనిర్దేశం చేసిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్న రాష్ట్ర కమిటీ, ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందన్నారు.

విద్యుత్ స్థంబాలు ఏర్పాటు

తుగ్గలి, జూన్ 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో దేశాయి తాండకు తాగునీటి సమస్యను తీర్చేందుకు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సహకారంతో విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేయడం జరిగిందని జడ్‌పిటిసి పులికొండ నాయక్ ఆ గ్రామ వైసిపి నాయకులు సోమశేఖ ర్‌రెడ్డి, దివాకర్‌లు పేర్కొన్నారు. అందులో భాగంగానే జగనన్న కాలనీ నుండి మెయిన్ విద్యుత్ లైన్ వరకు విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే జగనన్న కాలనీలోని బోరు నుండి దేశాయి తాండా వరకు ఇప్పటికే పైప్‌లైన్‌లు వేయడం జరిగిందన్నారు. అలాగే విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి విద్యుత్ అధికారులచే విద్యుత్ సరఫరా అందించి త్వరలో దేశాయి తాండాకు నీటి సమస్యను శాశ్వత పరిష్కార మార్గం చూపడం జరుగుతుందన్నారు. దీంతో దేశాయి తాండకు తాగునీటి సమస్యను పరిష్కరించిన పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పసుల హనుమన్న, సుధాకర్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిదులు అధికారి యంత్రాంగం

పగిడ్యాల, జూన్ 23, ప్రభాతవార్త : రాష్ట్రముఖ్యమంత్రి వైఎన్.జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్న సురక్ష ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని శుక్రవారం ప్రజాప్రతినిదులు అధికార యంత్రాంగం పాల్గొన్నారు. మండల అభివృద్ధి కార్యాలయం, మండల పరిధిలోని నెహ్రూనగర్ గ్రామ సచివాలయం -1, నెహ్రూనగర్ సచివాలయం -2, కొత్త ముచ్చుమర్రిగ్రామసచివాలయం, పాత ముచ్చుమర్రి గ్రామసచివాలయం, పగిడ్యాల గ్రామసచివాలయం -1, పగిడ్యాల సచివాలయం -2, సంకిరేణిపల్లె గ్రామ సచివాలయం, లక్ష్మాపురం గ్రామసచివాలయం -1, లక్ష్మాపురం గ్రామసచివాలయం -2, (ప్రాతకోట) లక్ష్మాపురం గ్రామసచివాలయం -3, (గణపురం) లో జగనన్న సురక్ష ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో అయాగ్రామాలకు చెందిన గ్రామసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా మండల అభివృద్ధి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల అధ్యక్షురాలు మండ్ల మల్లేశ్వరి, మండల విస్తరణాధికారి నాగేంద్రయ్య, మండల విస్తరణాధికారి సుభాన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాలలో సీట్లు పెంచి బాలికల చదువును ప్రోత్సహించండి

ఆలూరు, జూన్ 23, ప్రభాతవార్త : కర్నూలు జిల్లాలో ఉన్న కస్తూరిబా పాఠశాలల్లో సీట్లు పెంచి బాలికల చదువును ప్రోత్సహించాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మోహన్ నాయక్, దుర్గా నాయక్‌లు ఇంచార్జ్ తహశీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన తర్వాత రాష్ట్రం లోనే అత్యంత కరువు జిల్లా కర్నూలు జిల్లానే అని అన్నారు. సామాజికంగా, ఆర్థిక ంగా, విద్యపరంగా పూర్తిగా వెనుకబడిన వారు అమ్మాయిలను చదివించడం కోసం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళల చదువు మధ్యలోనే ఆపేసి పెళ్లిళ్లు చేసేస్తున్నా రన్నారు. కస్తూరిబా పాఠశాలలో చదివేందుకు జిల్లాలో ఎక్కువ మంది బాలికలు పెద్దఎత్తున ఆసక్తి చూపుతున్నారని వారికి అడ్మిషన్లు ఇవ్వకపోతే బెంగళూరు, ముంబై, గోవా, కేరళ, హైదరాబాద్, గుంటూరు, కర్ణాటక రాష్ట్రాలకు వలసలకు వారి తల్లిదండ్రులతో పాటు పెద్దఎత్తున వెళ్తున్నారన్నారు. అటువంటి వారిని గుర్తించి వారికి కస్తూరిబా పాఠశాలలో అడ్మిషన్లు ఇప్పిస్తే చదువుకుని సమాజానికి ఉపయోగపడతారని, బాలికల విద్య మరింత మెరుగు పరచడానికి మంచి అవకాశం ఉందన్నారు. ఇతర జిల్లాల మాదిరిగా కాకుండ కర్నూలు జిల్లాను ప్రత్యేకంగా చూసి కెజిబివి పాఠశాలలో అదనంగా ఒక్కో పాఠశాలకు 20సీట్లు ఇవ్వాలని అప్పుడే మహిళలు చదువుకునే అవకాశం దొరుకుతుందని, సీట్లు పెంచితే ఇక్కడ మహిళా అభివృద్ధికి కృషి చేసిన వారవుతారన్నారు. జిల్లాలో ఆలూరు, మంత్రాలయం, ఆదోని, పత్తికొండ లాంటి ప్రాంతాల్లో అనేక మంది మహిళలు డ్రాప్‌ఔట్స్ ఉన్నారని వారందరికి కెజిబివిలో చదువుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దుర్గనాయక్, మల్లి నాయక్, రాజేష్, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

రూ.21లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ

నందికొట్కూరు, జూన్ 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోనేటమ్మపల్లి గ్రామంలో రూ.21 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు మండల పరిషత్ అధ్యక్షులు మురళీకృష్ణారెడ్డి శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో వివిధ గ్రామాలలో కోట్లాది రూపాయలతో పను లు చేపట్టామని, కోనేటమ్మపల్లిలో మెయిన్ డ్రైనేజ్ నిర్మాణంలో భాగంగా పనులు చేపట్టామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి సహకారంలో గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, సచివాలయాల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, బోయసూరి, పెద్దరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.బోయినపల్లిలో జనభాగీదారి కార్యక్రమం

వెల్దుర్తి, జూన్23, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో శుక్రవారం 1,2వ అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు చిన్నారులు, తల్లులతో కలిసి జనభాగీదారి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీటీచర్లు లలితమ్మ, కళావతమ్మలు చిన్నారులు, అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి గ్రామంలోని పురవీధుల్లో ర్యాలీ చేశారు. చిన్నారుల తల్లులకు వారు అవగాహన కల్పించారు. తల్లులచే రంగు రంగులతో అఆలు, ఇంగ్లీష్ అక్షరాలు, లెక్కలను వేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలల భవితకు భాగస్వామ్యమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వారు అన్నారు. 3 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రీస్కూల్‌లో చేర్పించడానికి తల్లితండ్రులు బాధ్యత వహించాలన్నారు. 5 సంవత్సరాలు పూర్తయిన వారిని ఎలిమెంటరీ పాఠశాలలో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే 1వ సెంటర్ నుంచి 17 మందిని, 2వ సెంటర్ నుంచి 25 మందిని గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంతో పిల్లలు బడికి వస్తే వారికి పోషకాహారాలు అందించబడతాయన్నారు. కోడిగ్రుడ్లు, ఆహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ విద్య-ఆటపాటల విద్య అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ పాఠశాల హెచ్ఎం నాగేంద్ర, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

ఆదోనిలీగల్, జూన్23, ప్రభాతవార్త ; గ్రామాల నుంచి వచ్చే నిరుపేద విద్యార్థులకు బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలని శుక్రవారం ఆర్టీసీ డిపో మేనేజర్ రఫికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భరత్‌కుమార్, శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదోని డివిజన్ కేంద్రంలో ఉన్న కళాశాలలకు, పాఠశాలలకు వివిధ గ్రామాల నుంచి వందల మంది విద్యార్థులు విద్యనభ్యసించడానికి రావడం జరుగుతుందన్నారు. గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు ప్రస్తుతం సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో సరైన సమయానికి కళాశాలలు, పాఠశాలలకు చేరుకోలేక పోతున్నారన్నారు. ఎలాగైనా కళాశాలలు, పాఠశాలలకు వెళ్లాలని విద్యార్థులు ప్రమాదకరమైనటువంటి ఆటో ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఇప్పటికే అనేకచోట్ల ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయని, కావున విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక విద్యార్థి బస్సులు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, నాగరాజు, గౌస్, వెంకటేష్, పవన్, ఈరన్న పాల్గొన్నారు.

కరెంట్ బిల్లులతో జనానికి షాక్

బేతంచెర్ల, జూన్23, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ట్రూప్ అప్, సర్దుబాటు బిల్లుల పేరుతో పేద ప్రజల పై మోపుతున్న విద్యుత్ బిల్లుల భారాన్ని ఉపసంహరించుకోవాలంటూ శుక్రవారం కరెంట్ బిల్లులతో జనానికి షాక్ పేరుతో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వై.బి.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యల్లయ్యలు కార్యకర్తలతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై వివిధ రకాలుగా పేద ప్రజల పై విద్యుత్ బిల్లుల మోత మోగిస్తున్నారని వారన్నారు. వీటిని ప్రభుత్వాలు ఉపసంహరించుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనలు తప్పవని వారు హెచ్చరించారు. గతంలో జరిగిన విద్యుత్ ఉద్యమానికి రెట్టింపుగా ఉద్యమం ఉవ్వెత్తుగా లేచిపడుతుందన్న విషయాన్ని ప్రభుత్వాలు ముందస్తుగానే గుర్తిస్తే మంచిదని లేకపోతే జరగబోయే పరిణామాలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు షేబారాణి, రామాంజనేయులు, బాలయ్య, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పై పోరాటాలకు సన్నద్ధం కండి

బేతంచెర్ల, జూన్23, ప్రభాతవార్త: రైతుల సమస్యలు పరిష్కరించుకునేందుకు రైతులందరూ సంఘటితమై పోరాటాలకు సన్నద్ధులు కావాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ పిలుపునిచ్చారు .శుక్రవారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో రైతు సంఘం సమావేశం జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వి.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఖరీఫ్, రబీ సీజన్లల్లో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పంట కోసం ఖర్చుచేసిన దానికి 50శాతం అదనంగా కలిపి మద్దతు ధర ప్రకటించాలని ఎన్నోమార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితంలేదన్నారు. ఇలాగే నకిలీ విత్తనాలు, ఎరువుల వంటి సమస్యలతో రైతులు ఎంతో మంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీటన్నింటిని పరిష్కరించుకునేందుకు ప్రభుత్వాల పై ఉద్యమించేలా సన్నద్ధులుగా ఉండాలని కోరారు. అలాగే మండలంలోని పది గ్రామాల నుండి వచ్చిన రైతులతో స్తానికంగా ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలోనే బేతంచెర్ల మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా జి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాంమోహన్, ఉపాధ్యక్షులు రామతిమ్మారెడ్డి, గురుస్వామి, సహాయ కార్యదర్శి పద్మావతమ్మ, సహాయ కార్యదర్శి సర్వోత్తమరెడ్డి, పక్కీరయ్య, గౌరవాధ్యక్షులు కృష్ణన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

చాగలమర్రి, జూన్23, ప్రభాతవార్త: ప్రభుత్వం చేపట్టనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు రామిశెట్టి వీరభద్రుడు పిలుపునిచ్చారు. శుక్రవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిపి అధ్యక్షతన మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా అర్హులై ఉండి ఏ కారణం చేత సంక్షేమ పథకాలు అందనివారికి కూడా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. గడప గడపకు వెళ్లి వారికి అవసరమైన జనన, మరణ, వివాహ తదితర 11 రకాల ధృవపత్రాలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 24వ తేది నుంచి వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అవసరమైన సర్టిఫికెట్లకు సంబంధించిన వివరాలను నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీరికి సచివాలయాల వద్ద శిబిరాలు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాల సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మహబూబ్ దౌలా, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఏవో రంగనేతాజీ, ఇన్‌చార్జ్ ఈవోఆర్డీ సుదర్శన్‌రావు, ఎంఎల్‌వో హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపు నిర్వాహకుడు అరెస్ట్ - కేసు నమోదు

బేతంచెర్ల, జూన్23, ప్రభాతవార్త: మండల పరిధిలోని సీతారామాపురం గ్రామానికి చెందిన జి.మాదన్న అనే వ్యక్తి అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తుండగా అరెస్ట్‌చేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ శుక్రవారం తెలిపారు. సమాచారం మేరకు దాడిచేయగా గ్రామంలోని పాఠశాల పరిసరాల్లో మాదన్న బెల్ట్‌షాపు నిర్వహిస్తుండగా అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 11క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి

ప్యాపిలి జూన్23(ప్రభాతవార్త): జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని టిడిపి మండల అధ్యక్షులు రామసుబ్బయ్య డిమాండ్ చేశారు. ప్యాపిలి పట్టణంలోని జూనియర్ కళాశాలను గురువారం టిడిపి బృందం సభ్యులు సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు పుస్తకాలను ప్రభుత్వం పంపిణి చేయడం లేదని, పుస్తకాలను బయట కోనుకోవాలని సర్కులర్ జారీ చేయడం దారుణమని ఖండించారు. ప్యాపిలి మండలం వెనకబడిన ప్రాంతమని, కళాశాలలో పేదవిద్యార్థులు చదువుతున్నారని వారికి ప్రభుత్వమే పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఎల్‌కెజి నుండి పిజి వరకు ఉచితవిద్యను అందిస్తామని గోప్పలు చెపుతున్న ప్రభుత్వం పేద విద్యార్థులకు పుస్తకాలను పంపిణి చేయలేక పోతున్నదని ధ్వజమెత్తారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి జూనియర్ కళాశాలల విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను, సామాగ్రిని అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నసుంకయ్య, ఉపాధ్యాక్షులు బాలరంగన్న, మండల కార్యవర్గ సభ్యులు ఆర్సీ.మద్దిలేటి, పూజారి శివ, కొంగనపల్లెల్లె మధు, శ్రీను, హర్ష, కలచట్ల ప్రసాద్, రాజశేఖర్, మసాల రామచంద్ర, టిడిపి యువజన సంఘం నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శేషాద్రి మృతి పార్టీకి తీరనిలోటు

నివాళులు అర్పించిన నాయకులు

కౌతాళం, జూన్23, ప్రభాతవార్త ; టీడీపీ సీనియర్ నాయకులు ఎరిగేరి గాజుల శేషాద్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబాన్ని ఓదార్చారు. శేషాద్రి మృతి పార్టీకి తీరనిలోటని వాపోయారు. పార్టీ బాధితా కుటుంబానికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ నాయకులు రామలింగన్న, శేఖర్, బసవరాజు, అంజి, రోహిత్, నాగరాజు, మానేష్ తదితరులు ఉన్నారు.

అనుమతి లేని విత్తనాలు అమ్మితే చర్యలు

మద్దికెర, జూన్ 23, ప్రభాతవార్త : మండలంలో ఫర్టిలైజర్ల దుకాణాలలో అనుమతి లేని విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి రవి తెలిపారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి శివసాయి ట్రేడర్స్, లేపాక్షి కెమికల్స్ ఫర్టిలైజర్ మరియు కోరమాండల్‌లలో వ్యవసాయాధికారి తనిఖీలు నిర్వహించి డీలర్లకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మినా, కొనినా తప్పనిసరిగా రశీదులో డీలర్ సంతకం, బ్యాచ్ నంబరు, నిల్వ గల తేదీ రైతు సంతకం ఉండాలని తెలిపారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించండి

హొళగుంద, జూన్ 23, ప్రభాతవార్త : హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని వైసిపి యువనేత ఎస్‌కె గిరి అన్నారు. శుక్రవా రం కర్నూలు జిల్లా డిఈఓ కార్యాలయంలో డిఈఓ రంగారెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ 4 మీడియంలు ఉన్నాయన్నారు. ఈ నాలుగు మీడియంలకు కేవలం 20మంది ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు లేక వేరే ప్రాంతాలకు టిసిలు తీసుకుని వెళ్తున్నారన్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులను నియమించాలని డిఈఓను కోరారు.

జగనన్న సురక్ష కార్యక్రమంపై వాలెంటీర్లకు అవగాహన సదస్సు

ఆత్మకూరు, జూన్ 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై వాలెంటీర్లు మరియు గృహసారథులకు మండల జేసిఎస్ కన్వీనర్ రాజమోహన్‌రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు 11 రకాల సేవలను సర్వీస్ చార్జీలు లేకుండా అంధిస్తున్నారని, క్యాంపుల్లో అన్ని రకాల వినతులు పరిష్కారానికి చర్యలు తీసుకునేలా ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాలతో మండల ప్రాంతంలోని అన్ని సచివాలయాలలో అవగాహన సదస్సులు పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఓ మోహన్, గ్రామ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, సర్పంచ్, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

కొత్తపల్లి, జూన్ 23, ప్రభాతవార్త: కల్వకుర్తి నుండి నంద్యాల వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి 167కెలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు ఎన్.సంజీవరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.స్వాములు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలు ఇన్‌పుట్ సబ్సిడి రైతులకు మద్దతు ధర తదితర సమస్యలను పరిష్కారించాలని మండల పరిధిలోని శివపురం, పెద్దగుమ్మడాపురం, ముసలమడుగు, ఎర్రమఠం గ్రామ పంచాయితీలలోని రైతు భరోసా కేంద్రాలలోని వి.ఏ.ఏ.లకు వినతి పత్రాలను అందజేశారు. 167కెజాతీయ రహదారిలో మండలంలో 290 ఎకరాల భూమిని రైతులు కోల్పోతున్నారని వారితో ఎలాంటి సమావేశం నిర్వహించకుండా భూసేకరణ చేయడం సరి అయిన పద్ధతి కాదని 2013 చట్టం ప్రకారం రైతులక

రామళ్లకోట ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థికి విద్యుత్‌షాక్

-పాఠశాల హెచ్ఎం,ఉపాధ్యాయులు,సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే అంటున్న తల్లితండ్రులు...

వెల్దుర్తి,జూన్23,ప్రభాతవార్త : మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న విద్యార్థి లోకేష్‌కు గురువారం పాఠశాల ఆవరణలో విద్యుత్‌షాక్‌కు గురై గాయాల పాలయ్యాడు. పాఠశాలలో రాగిజావ త్రాగిన అనంతరం గ్లాసులు కడిగేందుకు వెళ్లి క్రమంలో విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. పబ్లిక్ కోసం ఏర్పాటుచేసిన సిస్టమ్ ప్రక్కన గల స్టార్టర్ బాక్స్ బిగించిన పోల్‌కు,లూజ్‌గా ఉన్న విద్యుత్ తీగల ద్వార విద్యుత్ సరఫరా కావడంతో ఆ విద్యార్థికి విద్యుత్‌షాక్ తగిలింది. అటుగా వెళ్తున్న మీ సేవ రాజేష్ అది గమనించి చిన్నారిని కాపాడేందుకు వెళ్లి తను కూడ షాక్‌కు గురై దూరం పడ్డాడు. అయితే ఆ చిన్నారికి కాలికి,చేతికి,వీపు భాగంలో గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న తల్లితండ్రులు,బంధువులు గ్రామంలోని ప్రైవేట్ పాఠశాలలో తమ కుమారుడికి ప్రథమచికిత్స అందించి,వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాలకు బైక్‌పై తీసుకువచ్చారు. సిహెచ్‌సిలు వైద్యులు ఆ విద్యార్థికి వైద్యసేవలు అందించారు. ప్రాణపాయం లేదని తెలిపారు. వెల్దుర్తి సిహెచ్‌సిలో చికిత్స పొందుతున్నది తెలుసుకొని మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,పాఠశాల హెచ్ఎం కిష్టన్న,ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని చూసి వారు తల్లితం డ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తల్లితండ్రులు రవి,మహాలక్ష్మి మాట్లాడుతూ బోరు మోటర్,సిస్టమ్‌కు ఏర్పాటుచేసిన స్టార్టర్ బాక్స్ ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి తక్కువ ఎత్తులో ఉండడం అది పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిరంతరం తిరిగే ప్రదేశంలో ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. విద్యుత్‌షాక్‌కు గురై తమ కుమారుడు గ్రామంలో ప్రథమచికిత్స అందించే సమయంలో ఒక్కరు కూడ పాఠశాల నుంచి రాకపోవడం విచారకరమన్నారు. విద్యార్థులకు పాఠశాలలోనే త్రాగునీరు ఏర్పాటుచేయకపోవడం,వారు నీళ్లు త్రాగేందుకు,చేతులు కడుక్కునేందుకు ఎక్కడికి వెళ్తున్నారో గమనించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని తల్లితండ్రులు,బంధువులు

ఆరోపించారు. పాఠశాల హెచ్ఎం,ఉపాధ్యాయులు తాము ఈ విషయంపై పలుమార్లు అధికారులకు చెప్పామన్నారు. ఆ పోల్ వద్ద ఎర్త్ వస్తున్నది తెలిసినను గ్రామపంచాయతీ అధికారులు,విద్యుత్ అధికారులు పట్టించుకోలేదని వారు ఆవేదన చెందారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు జిల్లాఅధికారులను కోరుతున్నారు.

కావేరి సీడ్స్ బాధితులకు న్యాయం చేయాలి

జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం

పాణ్యం శాసన సబ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కోడుమూరు శాసన సబ్యులు జె.సుధాకర్

కర్నూలు, జూన్, 23, ప్రభాతవార్త : జిల్లాలో కావేరి సీడ్స్ వల్ల నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు న్యాయం జరగలేదని పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి డాక్టర్ సుధాకర్ జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు..శుక్రవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, పాణ్యం శాసన సబ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కోడుమూరు శాసన సబ్యులు జె.సుధాకర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నకిలీ విత్తనాల పై జరిగిన సమీక్షలో భాగంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై ఇంతవరకు ఎవరి మీద ఏమి చర్యలు తీసుకున్నారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వర లక్ష్మి ని ప్రశ్నించారు.. నకిలీ విత్తనాలు విక్రయించిన కంపెనీల పై చర్య తీసుకోకపోతే, ఇతర కంపెనీలకు ఏం భయం ఉంటుందని ప్రశ్నించారు. ఈ అంశంలో రైతులకు అన్యాయం చేసే పరిస్థితి తీసుకురావద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కోడుమూరు ఎమ్మెల్యే కూడా ఈ అంశంపై పై స్పందిస్తూ రైతులు కావేరి సీడ్స్ ను బ్యాన్ చేశారు కానీ, డిపార్ట్మెంట్ మాత్రం ఏమీ చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సి బెళగల్ మండలంలో కూడా నకిలీ విత్తనాల విక్రయాల వల్ల రైతులు ఎక్కువగా మోసపోతున్నారని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తెచ్చారు. కావేరి సీడ్స్ అంశం కమిషనరేట్ లో పెండింగ్ లో ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎమ్మెల్యేలకు సమాధానం ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ నకిలీ విత్తనాల అమ్మే వారిపై ఆకస్మిక దాడులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో నకిలీ విత్తనాల ద్వారా నష్టపోయిన రైతులకు సంబంధించిన అంశంపై నష్టపరిహారానికి సంబంధించి జిల్లా సాయి సలహా మండలి సమావేశంలో జరిగిన చర్చా వివరాలను రూపొందిస్తూ వ్యవసాయ శాఖ కమిషనర్ కు లేఖ రాయాలని జిల్లా వ్యవసాయ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ-క్రాప్ బుకింగ్ అయిన పంటలకు సంబంధించి తప్పనిసరిగా సూపర్వైజరీ చెక్స్ క్షేత్ర స్థాయిలో కూడా చేయాలని సూచించారు.. ఒక వేళ సదరు పంట పొలంలో అదే పంట లేకపోతే చర్యలు తప్పవన్నారు. కౌలు రైతులకు నిర్దేశించిన లక్ష్యం మేరకు సిసిఆర్సి కార్డ్స్ అందచేయాలని, కల్లూరు మండలంలో ఎక్కువ శాతం కౌలు రైతులు ఉన్నారని అందరినీ గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిహెచ్సి గ్రూపులకు సంబంధించి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్స్ ద్వారా రైతులకు అవసరం మేరకు వారికి పనిముట్లు అందజేయాలన్నారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో సిబ్బంది సరిగ్గా ఉండడం లేదని, రైతులకు అందుబాటులో ఉండడం లేదని, తగిన చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తెచ్చారు..సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.ఎల్.వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి డా.రామచంద్రయ్య, మార్కెటింగ్, ఉద్యాన, మార్క్ ఫెడ్ తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో క్రీడ స్ఫూర్తిని నింపడానికే ఒలంపిక్ డే రన్ ర్యాలీ

- కాటసాని ఓబుళరెడ్డి

బనగానపల్లె,జూన్23,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో ఒలంపిక్ డే రన్-2023 సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించి ర్యాలీని బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి,బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం హైస్కూల్ గ్రౌండ్ నుంచి పోలీస్‌స్టేషన్,ఆస్థానం మీదుగా సర్కిల్ పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని క్రీడాకారులు ఇలాంటి వేదికలను ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం కాటసాని ఓబుళరెడ్డి మాట్లాడుతూ ఒలంపిక్ డే రన్ సందర్భంగా దేశవ్యాప్తంగా క్రీడాకారుల్లో క్రీడాస్ఫూర్తిని నింపడానికి ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే విద్యార్థులు,క్రీడాకారులు, వ్యాయామకారులతో కలిసి క్రీడాజ్యోతిని ప్రారంభించి ర్యాలీని నిర్వహించడం జరిగిందని ఆయన తెలియజేశారు. అలాగే బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా,క్రీడా కార్యక్రమాలను చేపట్టి గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి,వైసీపీ మైనార్టీ నాయకులు అత్తార్ జాహీద్ హుస్సేన్,సీనియర్ న్యాయవాది మాధవరెడ్డి,అవుకు మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్‌రావు, వ్యాయామ అధ్యాపకులు,క్రీడాకారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో విద్యార్థుల ప్రభంజనం

కర్నూలు రూరల్,జూన్ 23,ప్రభాతవార్త : ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్-2023లో సేపియంట్ సైనిక్ అకాడమీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని అకాడమీ డైరెక్టర్ వి స్టీఫెన్ శుక్రవారం తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరానికి జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌లో సేపియంట్ సైనిక్ అకాడమీ చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ చాటారన్నారు. ఆవులు వాహిన్‌రెడ్డి(ఏపిపిఎల్.నం. 231310138645)(హెచ్,నం.1205020400) ఏపి,తెలంగాణ రెండు రాష్ట్రాలకు గాను మొదటి ర్యాంకును సాధించగా ఆల్ఇండియా ర్యాంకింగ్స్‌లో 76వ స్థానంలో నిలిచారన్నారు. తమ విద్యార్థులు ఆశించిన ఫలితాలను సాధిస్తూ వారియొక్క కళలను,ఆశయాలను నెరవేర్చుకోవాలన్నారు. స్థాపించిన మొదటి,రెండు సంవత్సరాలలోనే 11మందికి పైగా తమ విద్యార్థులు,ఆల్ ఇండియా సైనిక్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ ఏడాది సాధించిన స్టేట్ ఫస్ట్ ర్యాంకు తమ విజయానికి నాంది అన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇవ్వడానికి కృషి చేస్తామన్నారు. మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులను,దీనికి కృషి చేసిన స్టాఫ్,తల్లిదండ్రులను అభినందించడం జరిగిందన్నారు.

ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డు సప్లమెంటరీ ఫలితాలు విడుదల

- బాలికల ఉత్తీర్ణత శాతం అధికం

- ఈనెల 29 వరకు రీకౌంటింగ్, రీ వేరిఫికేషన్ కొరకు ధరఖాస్తులు

నంద్యాల విద్య,జూన్ 23, ప్రభాతవార్త: పదవ తరగతి అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్ష ఫలితాలు శుక్రవారం విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్ విడుదల చేశారు. ఈనెల 2వ తేది నుంచి 10వ తేది వరకు అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీ క్షలు నిర్వహించారు. పరీక్ష దిద్దే కేంద్రాలు 23 జిల్లాల్లో పూర్తిచేశారు. ఈఫలితాలు ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒకింత ఆశాజనకంగా, నిరాశజనకంగాను ఏర్పడ్డాయి. మొత్తంపై బాలికల ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉంది. నంద్యాల జిల్లా రాష్ట్రంలో 11వ స్థానంలో 64.99 శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షకు హాజరైన వారు 10,092 మంది కాగ, పాస్ అయిన వారు 6,559 మంది ఉన్నారు. కర్నూలు జిల్లా రాష్ట్రంలో 25వ స్థానం లభించి 45.12 శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షకు 12,521 మంది హాజరుకాగ అందులో 5,650 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖాధికారులు వి రంగారెడ్డి, కె సుధాకర్‌రెడ్డిలు తెలిపారు. ఈనెల 29 లోపల రీకౌంటింగ్‌కు, ధరఖాస్తులను సిఎఫ్ఎంఎస్ సిటిజన్ చలాన ద్వారా ఒక్కొక్క సబ్జెక్టుకు రూ.500లు చెల్లించాలి. జవాబు పత్రాల ఫోటో కాపీ కోసం రీ వేరిఫికేషన్‌కు అభ్యర్థులు ప్రతి సబ్జెక్టుకు రూ.1000లు సిటిజన్ చలాన ద్వారా ఈనెల 29లోపల చెల్లించాలన్నారు. రీ వేరిఫికేషన్ కోసం చేసుకున్న అభ్యర్థులు రీ కౌంటింగ్ కోసం ధరఖాస్తులు అవసరం లేదన్నారు. నగదు, డిమాండ్ డ్రాఫ్ట్ వంటివి తీసుకొనబడవని సిఎఫ్ఎంఎస్ చలాన ద్వారా మాత్రమే అధికార వెబ్‌సైట్ నందు ధరఖాస్తులు డిఇఓ కార్యాలయంలోని కౌంటర్‌లో సంబంధిత హెచ్ఎం ద్వారా కౌంటర్ సంతకం చేసి చెల్లించాలని ప్రభుత్వ పరీక్షల సంచాలకులు దేవానంద్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. పాస్ అయిన విద్యార్థులకు ప్రస్తుతానికి ప్రొవిజనల్ సర్టిఫికెట్ అందజేస్తామని దీంతో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందిలేకుండా మొదటి సంవత్సరం ఇంటర్‌లో చేరడానికి అవకాశం ఉంటుందన్నారు. నాలుగు రోజుల అనంతరం మార్కుల జాబితాను అధికారిక వెబ్‌సైట్ నందు ఉంచబడతాయన్నారు. నిబంధనలు పాటించి రీ వేరిఫికేషన్, రీ కౌంటింగ్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు వివరాలు డిఇఓ కార్యాలయంలో తెలుసుకోవాలని సూచించారు.

మత్స్యకారులతో ఆత్మీయ సమ్మేళనం

- చల్లా కుటుంబం

అవుకు,జూన్23,ప్రభాతవార్త: అవుకు పట్టణానికి చెందిన మత్స్యకారులతో చల్లా కుటుంబం శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల సంఘానికి,చల్లా కుటుంబానికి అవినాభవ సంబంధం గురించి మరొకసారి గుర్తు చేశారు. గతంలో చల్లా కుటుంబానికి మత్స్యకారుల సంఘం చేసిన సహాయసహకారాలు మరువలేనివని కొనియాడారు. రాబోయే కాలంలో కూడా మత్స్యకారుల సహాయ సహకారాలు అందించాలని ఎటువంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే చల్లా కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి,అవుకు మండల అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌రెడ్డి,అవుకు పీఏసీఎస్ చైర్‌పర్సన్ చల్లా విజయ్‌భాస్కర్‌రెడ్డి,అవుకు పట్టణ మాజీ సర్పంచ్ చల్లా అమర్‌నాథ్‌రెడ్డి,అవుకు పట్టణ ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి,అవుకు పట్టణ మాజీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి,వైసీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,అవుకు పట్టణానికి చెందిన మత్స్యకారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మహిళను ఢీ కొన్న పోలీసు జీపు

కోడుమూరు,జూన్ 23, ప్రభాతవార్త : కోడుమూరు పట్టణంలో రామన్ ప్రైవేట్ స్కూల్ దగ్గర శుక్రవారం ఉదయం పోలీసు జీపు ఎపి04ఎ 8379 అనే వాహనం మహిళను ఢీ కొట్టింది. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రమాదానికి గురి చేసింది, నంద్యాలలో ఎ.ఆర్ పోలీస్ డిపార్టుమెంట్‌లో ఎ.ఎస్.ఐ గా వీరన్నగా గుర్తించారు. ఆయనది స్వంత వూరు ఎమ్మిగనూరు. ఉదయం ఎమ్మిగనూరు నుంచి వేగంగా నంద్యాలకు వెళ్తూ కోడుమూరులో రోడ్డు పక్కన వెళ్తున్న సుజాత అనే మహిళను ఢీ కొట్టి అక్కడి నుంచి పారి పోయేందుకు ప్రత్నించగా అక్కడ ఉన్న స్థానికులు వెంటనే వీరన్నను పట్టుకొని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలిసిన పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ప్రమాదానికి గురి చేసిన ఎ.ఎస్.ఐ వీరన్నను అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదంలో గాయాలకు గురి అయిన మహిళను హుటా హుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం కోడుమూరు వైద్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లమని సుజాత బంధువులకు సూచించారు. ఈ మేరకు సుజాతను మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రమాదానికి గురి చేసిన ఎఎస్ఐ వీరన్న ఉదయమే తాగి డ్రైవింగ్ చేయడంతోనే ఈ ప్రమాదానికి కారుకులైయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు కోడుమూరు పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

మహానందీశ్వరుని సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

మహానంది, జూన్ 23, ప్రభాతవార్త: ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని సన్నిధిలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి బసవరాజు కుటుంబ సమేతంగా శుక్రవారం వచ్చారు. ఆలయదర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, తహాశీల్దార్ జనార్ధన్‌శెట్టి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలంకార మండపంలో వేదపండితుల ఆశీర్వచనం, స్వామివార్ల తీర్థప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు అర్జునవర్మ, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అగ్నిమాపకశాఖ హెడ్‌కానిస్టేబుల్ మృతి

ఆళ్లగడ్డ, జూన్ 23, ప్రభాతవార్త: ఆళ్లగ డ్డ పట్టణ సమీపంలోని బత్తలూరు గ్రా మ సమీపంలో శుక్రవారం తెల్లవారు జామున నంద్యాలలో అగ్నిమాపక శాఖ లో పనిచేస్తున్న పగడాల సంజీవరా యుడు (42) గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతిచెందారు. వివరాల్లోకి వెళ్లితే ఉయ్యలవాడ గ్రామానికిచెందిన పగడాల సావిత్రీ, తండ్రి పగడాల నాగన్నల కుమారుడు నంద్యాల్లో పనిచేస్తు విధులు ముగించుకొని ఆళ్లగడ్డ కు వస్తుండగా బత్తులూరు వద్ద ప్రమాదం చోటుచేసుకోవడంతో మృతిచెం దాడు. రూరల్ ఎస్ఐ కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపా రు. ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వా సుపత్రికి తరలించి అనంతరం డెడ్ బాడీని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈయనకు భార్య లలిత, ఇద్దరు కుమారులున్నారు.

చెక్‌బౌన్స్ కేసులో వ్యక్తికి జైలుశిక్ష

ఆదోనిలీగల్, జూన్23, ప్రభాతవార్త ; ఆదోని కోర్టు ఓ వ్యక్తికి చెక్‌బౌన్స్ కేసులో ఆరు నెలల జైలుశిక్ష విధించినట్లు న్యాయవాది వీరేష్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఆదోని పట్టణానికి చెందిన మహ్మద్‌జుబేర్ అనే వ్యక్తి 28-03-2017వ తేదీన శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్‌లో రూ.2,09,000 అప్పు తీసుకున్నాడు. అందుకుగానూ చెక్కులు ఇవ్వగా, ఆ చెక్కులు బౌన్స్ కావడం, అప్పు చెల్లించకపోవడంతో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ వారు 27-09-2018లో కోర్టులో కేసు నమోదు చేశారన్నారు. కేసు పూర్వాపరాలను విచారించిన ఆదోని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రమణారెడ్డి చెక్‌బౌన్స్ కేసు కింద మహ్మద్‌జుబేర్‌కు ఆరు నెలల పాటు జైలుశిక్షతో పాటు రూ.4,18,000 జరిమానా విధించినట్లు చెప్పారు.

నాడు దండగా - నేడు పండుగ - యంయల్ఎ శిల్పా

నంద్యాల, జూన్ 23,ప్రభాతవార్తప్రతినిధి : వ్యవసాయం నాడు దండగా అన్న చంద్రబాబుకు నేడు వ్యవసాయం పండుగా చేసి చూపించామని యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి అన్నారు. శుక్రవారము స్థానికి టెక్కె మార్కెట్ యార్డు నందు పసుపు కొనుగోలు కేంద్రాన్ని యంయల్ఎ శిల్పారవిచంద్రాకిశోరురెడ్డి లాంచనంగా ప్రారంబించారు. ఈసందర్భముగా అయన మాట్లాబుతూ నాడు చంద్రబాబునాయుడు వ్యవసాయము దండగా అని వ్యాఖ్యానించి రైతులను అవమానించగా అదే వ్యవసాయమును మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి పండుగ చేసి చూపించాడని చెప్పారు. జగనన్న ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతు బాగుంటేనే రాష్ట్రం సుభీక్షంగా ఉంటుందని నమ్మిన వ్యక్తి మా నాయకుడని చెప్పారు. తద్వారా దేశము కూడా బాగుటుందని రైతుల పక్షాన నిలిచాడని చెప్పారు. ప్రదానంగా పసుపు రైతులకు అండగా నిలిచి బహిరంగ మార్కెట్‌ల్లో కంటే అదికముగా పుసుపుకు ప్రభుత్వం మద్దత్తు ధర కల్పించిందన్నారు. నేరుగా రైతున్నలు పండించిన పుసుపు పంట దిగుబడులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మకొనే అవకాశమును కల్పించడము జరిగిందన్నారు. బహిరంగ మార్కెట్ ల్లో క్వింటా పుసుపు ధర రూ 5000,4500 ఉండగా రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో అంత కంటే అదికముగా ప్రభుత్వం రూ 6850 మద్దత్తు ధర ప్రకటించి కొనుగోలు చేయడము జరుగు తుందని చెప్పారు. పసుపు సాగు చేసి రైతున్నలే మద్దత్తు ధరకు పంటను అమ్మకొనే వీలు కల్పించడము పట్ల రైతులు సంతోషము వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అలాగే,నంద్యాల కరక్నూలు ఉమ్మడి జిలాల్లో మిర్చి రైతులకు సమీపముతో నంద్యాల మార్టెక్ యార్డులో మద్దత్తు దరకే కొనుగోలు చేయడము జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశమును రైతులు సద్వినియోగము చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలోఎపి మార్కెఫెడ్ చైర్మన్ పిపినాగిరెడ్డి వైయస్ చైర్మన్ చిమ్మానాగన్న మున్సుల్ వైస్‌చైర్మన్ గంగిశెట్టి శ్రీదరు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయించినా, రవాణా చేసిన పిడియాక్టు కేసు నమోదు

నంద్యాల క్రైం, జూన్ 23, ప్రభాతవార్త: ప్రజల ప్రాణాన్ని హరించి వేసే గంజాయి విక్రయించినా, రవాణా చేసినా పిడియాక్టు కేసు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. బండిఆత్మకూరు మండలం, పరిసర ప్రాంతాల్లో మాదక ద్రవ్యాల కార్యకలాపాలకు పాల్పడుతున్న ఏ కోడూరు గ్రామ షేక్ బైరున్ బీ పిడియాక్టు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు మహిళపై 7 గంజాయి కేసులు నమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. ఆమె ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో నంద్యాల కలెక్టరుకు ప్రతిపాదనలు పంపగా పిడియాక్టు ఉత్తర్వులు జారీచేశారని తెలిపారు. బండిఆత్మకూరు ఎస్ఐ బాబు, సిబ్బంది ఆరెస్టు కేంద్ర కడప కారాగారానికి పంపడం జరిగింది.

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠినమైన చర్యలు: నంద్యాల జిల్లాలో ఏవరైనా మద్యం తాగి వాహనాలు నడిపినా, శాంతిభద్రతలకు ఆటంకం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రీనివాससెంటర్‌లో సిబ్బంది గస్తీ తిరుగుతుండగా మద్యం సేవించి రోడ్డుపై వచ్చిపోయే మహిళలను సైగలు చేస్తు ఈళలు, కేకలు వేస్తు అసభ్యపదజాలంతో దూషిస్తు ప్రవరి ్తంచిన వ్యక్తిని అరెస్టుచేసి కోర్టుకు పంపడం జరిగిందన్నారు. నంద్యాల సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేజ్ రాంభూపాల్‌రెడ్డి ముద్దాయికి 15 రోజులు జైలుశిక్ష విధిస్తు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు.

ఆలయ పరిసరాల షాపుల్లో అకస్మిక తనిఖీలు

-గుట్కాలు, సిగరెట్ అమ్మకాలు నిర్వహిస్తే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవు

మహానంది, జూన్ 23, ప్రభాతవార్త: మహానంది క్షేత్ర పరిధిలో ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బంది అధ్వర్యంలో షాపుల యందు అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీల్లో భాగంగా షాపుల యజమానుల నుండి సిగరెట్, బీడి, గుట్కా స్వాధీనం చేసుకున్నట్లు ఆలయ ఇఓ తెలిపారు. అనంతరం ఆలయ ఇఓ మాట్లాడుతూ క్షేత్ర పరిధిలో గుట్కా, సిగరెట్, బీడీలాంటి నిషేద వస్తువులు అమ్మితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. మొదటిసారి హెచ్చరించి వదిలేశామని మరలా పునరావృతమైతే వారిపై కఠిన చర్యలు తప్పవని షాపుల యజమానులకు హెచ్చరించారు. శనివారం షాపుల యజమా నులకు, హోటల్ యజమానులకు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షే త్రానికి వచ్చే భక్తులకు తినుబండారాలు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని అలా కాకుండా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ఓ వెంకటేశ్వర్లు